అన్నా మీ వెంటే మేముంటాం

మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

హత్నూర, ఆగస్టు19 : అన్నా మీ వెంటే మేముంటామని, ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ఎక్కడికక్కడ అడ్డుకొని అండగా నిలుస్తామని బీఆర్ఎస్ మండల నాయకులు తెలిపారు. సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల్లో హరీశ్‌రావుకు ఉన్న ఆధరణ జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు విచక్షణ మరిచి క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం కాదు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వారి ప్రభుత్వంతో అమలయ్యేలా చూడాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించినందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు క్యాంపు కార్యాలయంపై దాడులు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో శివశంకర్ రావు, అజ్మత్‌అలీ, శంకర్ పాల్గొన్నారు.

దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సంగారెడ్డి, ఆగస్టు 19 : కూకట్‌పల్లిలో న్యాయవాది సంతోశ్‌పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి పోలీసుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదులకు రక్షణగా రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

వాలీబాల్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



వాలీబాల్ నూతన కమిటీని సన్మానించిన అసోసియేషన్ సభ్యులు

సంగారెడ్డి, ఆగస్టు 19 : వాలీబాల్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశమై అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. అంతకు ముందు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన స్వరాజ్ ఆకస్మిక మృతితో ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. స్వరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పర్యవేక్షకుడు మల్లేశ్‌గౌడ్, డీవైఎస్‌వో అధికారి అభినవ్, జిమ్నాస్టిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ మెదక్ ప్రధాన కార్యదర్శి రవీందర్ సమక్షంలో కొత్త కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో తులసీదాస్, రాంచందర్, ఎబీఆ గౌసొద్దీన్, కిష్టయ్య, రామకృష్ణ, సంజీవ, సందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం: మాజీ మంత్రి కేటీఆర్‌కు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం: మాజీ మంత్రి హరీశ్‌రావుకు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

న్యాల్‌కల్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు రాఖీ కడుతున్న మాజీ జడ్పీటీసీ స్వప్నకుమారి

అనుబంధాల వేడుక

తోబుట్టువులకు తోడుగా.. అనుబంధాలకు రక్షణగా జరుపుకొనే రాఖీ పండుగ వేడుకలు కనులపండువలా జరిగాయి. సోమవారం రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని జిల్లాలో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు, అపురూప బంధాలకు ప్రతీకైన ఈ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో సోదరులకు అక్కా, చెల్లెల్లు రాఖీలు కట్టి, మిఠాయిలు తిని పించి సోదర భావాన్ని చాటుకున్నారు. పలు ప్రాంతాల్లో ఉన్న అక్కా, చెల్లెళ్లు సోదరులకు రాఖీ కట్టేందుకు పుట్టింటికి వచ్చారు. ఈ సందర్భంగా జీవితమంతా రక్షణగా ఉండాలని ఆశీస్సులు తీసుకొన్నారు. అనంతరం వారి తాహతుకు తగ్గట్లు సోదరీమణులకు కానుకలను అందజేశారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

- న్యూస్ నెట్‌వర్క్, సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 19

మునిపల్లి : బుసారెడ్డిపల్లిలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

సంగారెడి : గిరిజన నాయకులకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటిన విద్యార్థినులు

సదాశివపేట : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న సరస్వతీ శిశు మందిర్ చిన్నారులు

పటాన్‌చెరు: కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

బొల్లారం : తమ్ముడికి రాఖీ కడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

గుమ్మడిదల: సోదరులకు రాఖీ కడుతున్న చిన్నారి

మనూరు: అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి

న్యాల్‌కల్ : హద్నూర్‌లో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్క

అమీన్‌పూర్ : రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్

హత్నూర: అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి

జిన్నారం: తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

కోహీర్ : జహీరాబాద్‌లో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

సదాశివపేట : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న సరస్వతీ శిశు మందిర్ చిన్నారులు

ప్రజావాణి అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

- గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలి
- ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ వల్లూరు క్రాంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 : ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ట్రైనీ కలెక్టర్ మనోజ్‌తో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. మొత్తం 23 అర్జీలు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 12. మిగతా 11 అర్జీలు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి. సోమవారం రాఖీ పండగ కావడంతో ప్రజావాణికి అర్జీదారుల సంఖ్య తగ్గింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆయా అర్జీలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రజావాణికి విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణికి గైర్హాజరైన జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టరేట్ ఏవో పరమేశ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో అర్డీవో వసంత కుమారి, ఏవో పరమేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య చర్యలపై నిర్లక్ష్యం తగదు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 : జిల్లాలో పారిశుధ్య చర్యలపై నిర్లక్ష్యం తగదని కలెక్టర్ వల్లూరు క్రాంతి స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పంచాయతీ అధికారులు, వైద్యాధికారులు, మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య సిబ్బంది, వైద్యాధికారులు ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులు, డెంగీ కేసులు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. పారిశుధ్యం ద్వారా కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డీపీవో సాయిబాబా, డీఎం ఆండ్ హెచ్‌వో డాక్టర్ గాయత్రీ దేవి, డీఆర్డీవో జ్యోతి, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతారం జీపీ నిధులు దుర్వినియోగం

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు

గుమ్మడిదల, ఆగస్టు 19 : మండలంలోని అనంతారం పంచాయతీలో రూ.లక్షల్లో నిధులు దుర్వినియోగమయ్యామని గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. సోమవారం అనంతారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పభూపతిరెడ్డి, రాంరెడ్డి, ఇప్పశంకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ముకిష్టయ్య గ్రామస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత సర్పంచ్ చిమ్ముల దీపా నరేందర్‌రెడ్డి పాలనలో సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గోవర్ధన్‌రెడ్డి గ్రామానికి దత్తత తీసుకున్నారని తెలిపారు. గ్రామంలో తాగునీటి కొరత ఉండడంతో ట్రస్ట్ పేరు చెప్పి జీపీ, సీఎస్ఆర్ నిధులతో పది బోరు బావుల తవ్వకానికి, మోటర్లు ఏర్పాటు చేశారని తెలిపారు. వీటికి రూ.12 లక్షల 39 వేల 141 నిధులు వెచ్చించినట్లు బిల్లులు సృష్టించి నిధుల దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ నిధులను అధికారులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

ఆరోపణలు అవాస్తవం

ఈ విషయమై సీజీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గోవర్ధన్‌రెడ్డిని వివరణ కోరగా అనంతారం గ్రామాన్ని దత్తత తీసుకుని గుడులు, సీసీ రోడ్లు, బోరుబావులను తవ్వించి గ్రామస్తులకు సేవ చేశానని తెలిపారు. ఐదేండ్లలో గ్రామసభలు నిర్వహించినప్పుడు ఈ నిధుల దుర్వినియోగం జరిగాయని ఎందుకు ప్రశ్నించలేదని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. కావాలనే ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలని పూజలు

గుమ్మడిదల: వీరభద్రస్వామి ఆలయ పరిధిలోని వీరన్నచెరువులో పాశంబండపై పాశం పోసి వర్షాలు కురియాలని పూజలు చేస్తున్న గ్రామస్తులు

గుమ్మడిదల, ఆగస్టు 19 : వర్షాలు సమృద్ధిగా కురవాలి.. రైతులు పంటలు బాగా పండించాలని గ్రామస్తులు వీరభద్రస్వామి చెరువులో ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం మండలంలోని వీరన్నగూడెంలోని బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈవో శశిధర్‌గుప్తా, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, మాజీ చైర్మన్లు సద్ది విజయ భాస్కర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, సురభినా గేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ మమతావేణు, వీరన్నగూడెం, బొంతపల్లికి చెందిన గ్రామస్తులందరూప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించిన పాశాన్ని ఊరేగింపుగా తీసుకుని వీరన్నచెరువులోని పాశంబండపై పోసి గంగమ్మకు పూజలు నిర్వహించారు.

చండీహోమం

శ్రావణమాసం పౌర్ణమి పర్వదినంను పురస్కరించుకుని వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈవో శశిధర్‌గుప్తా, పర్యవేక్షకులు సోమయ్య, వేదపండితుల ఆధ్వర్యంలో చండీహోమాన్ని నిర్వహించారు. భక్తులు చండీహోమంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మండల పరిధిలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి జలమయమై రహదారులు – అమీన్‌పూర్, ఆగస్టు 19

మండలానికో నోడల్ అధికారి

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 : రుణమాఫీ ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకం కోసం ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. గత మూడు విడుతల్లో జరిగిన రుణమాఫీలో ఫిర్యాదుల నమోదు, పరిష్కారానికి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలోని 27 మండలాలకు మండల వ్యవసాయ శాఖ అధికారులను ఆయా మండలాలకు నోడల్ అధికారులుగా నియమించినట్టు వెల్లడించారు. వారు సాధారణ విధులతో పాటు రుణమాఫీ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు మండల కేంద్రాల్లోని వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ఫిర్యాదులను అన్ని వివరాలతో రికార్డు చేయాలన్నారు. బ్యాంకర్ల తప్పిదాలు, కుటుంబ నిర్ధారణ జరగనివి, మిస్సింగ్ డేటా, పంట రుణమాఫీ వచ్చి వెనుదిరిగిన రైతులు తదితర ఫిర్యాదులపై జిల్లాలోని పంట రుణ మాఫీ అర్హత కలిగిన రైతులు నోడల్ అధికారులకు తగిన పత్రాలు సమర్పించి పంట రుణమాఫీని పొందాలని తెలిపారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జెండావిష్కరణ

జెండా ఎగురవేస్తున్న సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్

కోహీర్, ఆగస్టు 19: జహీరాబాద్ పట్టణంలోని మార్కండేయ మందిరంలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను సంఘం డివిజన్ అధ్యక్షుడు గడ్డం జనార్దన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాదిలాగే ఈసారి రాఖీ పండుగను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పదో తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాములు నేత, ప్రధాన కార్యదర్శి మనోహర్, కోశాధికారి నాందేవ్, పండరి, పవన్, జగదీశ్, సుదర్శన్ బండారి, వెంకటయ్య, లక్ష్మణ్, సత్యనారాయణ, విఠల్, శ్రీనివాస్, మల్లయ్య, జగన్, పాండు, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపల్లిలో పెద్దమ్మ తల్లి బోనాలు

జిన్నారం, ఆగస్టు 19 :ఖాజీపల్లి గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా సోమవారం పెద్దమ్మ తల్లికి బోనాలు నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో రెండు రోజుల పాటు పోచమ్మ తల్లి, పెద్దమ్మ తల్లికి బోనాల పండుగను నిర్వహిస్తారు. సాయంత్రం పెద్దమ్మ తల్లికి మహిళలు బోనాలతో పోతరాజుల ఆటల మధ్య అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పూజలు చేశారు. రాత్రి ఫలహారం బండిని గ్రామస్తులు ఘనంగా ఊరేగించారు. గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో

వైభవంగా రుద్రాభిషేకం

స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

నారాయణఖేడ్, ఆగస్టు 19: శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం నారాయణఖేడ్ పట్టణంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన రుద్రాభిషేకం వైభవంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా అర్చకులు గురురాజ శర్మ సారథ్యంలో హోమం, స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నప్రసాద వితరణ గావించారు.

సందడిగా మారిన ఆలయం

రాయికోడ్, ఆగస్టు 19 : మండల కేంద్రంలో ఉన్న వీరభద్రేశ్వరస్వామి ఆలయంలో భక్తులతో సందడిగా మారింది. శ్రావణ సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజలు చేశారు.

నేడు సంగారెడ్డిలో మాక్‌పోలింగ్

సంగారెడ్డి, ఆగస్టు 19 (నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించిన ఈవీఎంలపై మంగళవారం నుంచి మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. సంగారెడ్డిలోని ఈవీఎం గోదాముల పక్కన ఉన్న కార్యాలయంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. జహీరాబాద్ పార్లమెంట్‌లోని 3 నియోజకవర్గాల్లోని 20 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో దిచేపట్టనున్నారు. సోమవారం నుంచి నాలుగురోజులు ఉదయం 10 నుంచి రాత్రి 7గంటల వరకు మాక్ పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు పరిశీలిస్తారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ ఎంపీగా పోటీచేసి ఓడిపోయిన బీబీ పాటిల్ ఈవీఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేశారు. తనకు అనుమానం ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం,వీవీప్యాట్‌లల పనితీరుపై నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేలా పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. బీబీ పాటిల్ దరఖాస్తును పరిశీలించిన ఎన్నికల కమిషన్ మాక్ పోలింగ్ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నది. జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో సంగారెడ్డిలో మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. జహీరాబాద్ పార్లమెంట్‌లోని నారాయణఖేడ్, అందోలు, జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎంపిక చేసిన 20 పోలింగ్ కేంద్రాల్లో వినియోగించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. ప్రతిరోజు నాలుగు ఈవీఎం(కంట్రోల్ యూని, రెండు బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్)లతో మాక్ పోలింగ్ చేపట్టనున్నారు. ఈ పోలింగ్‌లో బీబీ పాటిల్‌తోపాటు ఆయన ఎంపిక చేసిన 20 పోలింగ్ కేంద్రాల్లో పనిచేసిన ఎన్నికల ఏజెంట్లు పాలు పంచుకోనున్నారు. ఇతర పార్టీలు సైతం దరఖాస్తు చేసుకుంటే మాక్ పోలింగ్ లో అధికారులు అవకాశం కల్పించనున్నారు. ఇదిలా ఉంటే మాక్ పోలింగ్‌లో ప్రతిరోజు 1000 నుంచి 1400 ఓట్లు వేసి ఈవీఎం, వీవీ ప్యాట్‌ల పనితీరు పరిశీలించనున్నారు.

నేడు సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డికి సన్మానం

కోహీర్, ఆగస్టు 19 : సెట్విన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి తొలిసారి జహీరాబాద్ పట్టణానికి విచ్చేస్తున్న గిరిధర్‌రెడ్డిని మంగళవారం సన్మానిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి దామోదర రాజనర్సింహ హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపటి నుంచి క్రీడా పోటీలు

సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 : జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 31 వరకు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించాలని డీఈవో వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారని ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సీహెచ్ అమూల్యమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోటీలు ఉంటాయన్నారు. అండర్-14, 17 బాల బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఎంఈవో ఆధ్వర్యంలో సీనియర్ పీడీ, పీఈటీల సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయాలని ఆమె కోరారు.

ఫొటోగ్రాఫర్స్ మండల కమిటీ ఎన్నిక

సంగారెడ్డి, ఆగస్టు 19 : పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో సోమవారం ఫొటోగ్రాఫర్స్ సమావేశమై మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాలాజీ సతీశ్, ప్రధాన కార్యదర్శిగా భూమయ్య, కోశాధికారిగా మురళీ, సభ్యులుగా యాదగిరి, ఆంజనేయులు, రాజు, భవాని లక్ష్మణ్, భరత్, రవికాంత్, అజయ్, శ్రీనివాస్, ప్రభు, మహేశ్వరప్ప, గోపాల్, నర్సింహులు, రాజేశ్, సురేశ్, నరేందర్‌ను ఎన్నుకొన్నారు. అంతకు ముందు ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా కేక్ కట్ చేశారు.

సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీస్ ఫొటోగ్రాఫర్

బాధితుడు అరుణ్‌కుమార్‌కు ఫోన్‌ను అప్పగిస్తున్న యాదవరెడ్డి

సంగారెడ్డి, ఆగస్టు 19 : ఉద్యోగ విధుల్లో భాగంగా కార్యాలయానికి వెళ్తుండగా ప్రధాన రహదారిపై పడి ఉన్న సెల్‌ఫోన్‌ను గమనించిన పోలీస్ ఫొటోగ్రాఫర్ చిరంజీవి ఆ ఫోన్‌ను స్పెషల్ బ్రాంచ్ ఎస్సై యాదవరెడ్డికి అందజేశారు. సోమవారం బాధితుడు అరుణ్‌కుమార్‌కు ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ చేయాలి

రాయికోడ్, ఆగస్టు 19 : అర్హులందరికీ పంట రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెద్దగొల్ల తుకారంకురుమ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో పంట రుణమాఫీ ఉద్దేశించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు విడుతల్లో పంట రుణమాఫీ చేయడంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అమాయక రైతులను బ్యాంకు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసేలా రుణమాఫీ చేయడాన్ని విమర్శించారు. మూడో విడుత జాబితాలో అర్హులైన రైతుల పేర్లు లేకపోవడం ఏమిటిని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి అర్హులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి అందోళన తీవ్రం చేస్తామాన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

సంగారెడ్డి, ఆగస్టు 19 : ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా రూ.రెండు లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జయరాజు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావుకు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో చాలా మంది రైతులకు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ అని చెప్పి రేషన్‌కార్డు పరిగణలోకి తీసుకోవడంతో మాఫీ రాలేదన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాజయ్య, నాయకులు మాణిక్‌రెడ్డి, మల్లారెడ్డి, జైపాల్‌రెడ్డి, రైతులు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

SRS ప్రకటన/గమనిక

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ గుట్టమీది బీరప్ప, తండ్రి: అంజయ్య, వయస్సు: 49 సం।।లు, వృత్తి: పాలవ్యాపారం, నివాసం: పుప్పాలగూడ, రంగారెడ్డిగారి వ్యవసాయ భూమి, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు (మం), ఇంద్రేశం గ్రామం మరియు పంచాయతీలోని సర్వే నెం. 310అ లోని ఎ 3-21 గుంటలు, తూర్పు: చిన్నబాగారెడ్డి, పడమర: నవాబ్‌సాబ్ వ్యవసాయ భూమి, ఉత్తరం: బాల్ దేవమ్మ మరియు కిష్టయ్య వ్యవసాయ భూమి, దక్షిణం: నవాబ్‌సాబ్ వ్యవసాయ భూమి హద్దులు కలిగిన ఇట్టి భూములపై సంగారెడ్డి ఈనాటి III AD and SJ కోర్టులో కేసు OS 133/2017 పెండింగ్‌లో ఉంది. కాబట్టి, ఇట్టి భూమిపై లావాదేవీలు జరుపుటకు రాచమల్ల పెంటయ్యకి ఎలాంటి హక్కులు లేవు. కావున, యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా ఇతనిని నమ్మి ఈ భూమిపై వ్యవహారం నడిపినచో నా క్లయింట్ తీసుకొనబోవు చట్టపరమైన తగు చర్యలకు